## గులాబీపార్టీకి అండగా నిలవాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- అన్ని వర్గాలకు మంచి చేసిండు
- మా మద్దతు లక్ష్మారెడ్డి సారుకే..
- బీఆర్ఎస్‌లో భారీగా చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- కాంగ్రెస్ దుకాణం ఖాళీ



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఇప్పటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

జడ్చర్లటౌన్, నవంబర్ 11 : బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అండగా నిలవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు మంచి చేసిండు.. అదే దిశలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలా బాగుపరిచిండు.. మా మద్దతు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సారుకే అంటూ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొన్నారు. అదేవిధంగా నవాబ్‌పేట మండలం ఇప్పటూర్, పోమాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన వందమంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. మొదటగా నవాబ్‌పేట మండల కేంద్రం యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ యూత్ సభ్యులు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్యతో పాటు నాయకులు నర్సింహులు, యాదయ్య, దశరథం, చెన్నయ్య, శేఖర్ మరికొందరు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని కోడుగల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హుమాయున్ ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. గొల్లపల్లిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని 17వ, 19వ వార్డులకు చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ సర్కారుకు మద్దతుగా నిలవాలని, జడ్చర్ల నియోజకవర్గంలో లక్ష మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలి

- ఎంపీటీసీ అభిమన్యురెడ్డి

బాలానగర్, నవంబర్ 11 : ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను తరిమికొట్టాలని రాజాపూర్ మండలం ఎంపీటీసీ అభిమన్యురెడ్డి అన్నారు. మండలంలోని ఏడు గుట్టలతండాకు చెందిన యువకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఎంపీటీసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎంపీటీసీ మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, నరేందర్ ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి సహకారం

బాలానగర్, నవంబర్ 11 : మండలంలోని ఉటుకుంటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రాంజీతండాలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సహకారం చేస్తున్నట్లు వైస్ ఎంపీపీ వెంకటాచారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీని మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయానికి తన వంతుగా రూ. 10 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దాసునాయక్, రవి ఉన్నారు.

## ప్రజల కోసం పాటుపడతాం



బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాన్‌చెరువుతండా యువకులు

రాజాపూర్, నవంబర్ 11 : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రజా సంక్షేమం బాగుంటుందని, ప్రజల కోసం పాటుపడుతుందని ఎంపీటీసీ అభిమన్యురెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాన్‌చెరువుతండాకు చెందిన పది మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు అభిమన్యురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు నేరుగా అందుకున్నారని తెలిపారు. మన బతుకులు మార్చిన గులాబీ పార్టీకి ప్రతిఒక్కరూ మద్దతుగా నిలిచి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు.

## వైభవంగా గంధోత్సవం



హజ్రత్ సయ్యద్ హలీంషా, కలీంషా దర్గా గంధోత్సవ ఊరేగింపు

జడ్చర్లటౌన్, నవంబర్ 11 : జడ్చర్ల పట్టణ శివారులోని పెద్దగుట్ట వెనుక ఉన్న హజ్రత్ సయ్యద్ హలీంషా సాహెబ్ ఖాద్రీ, హజ్రత్ సయ్యద్ కలీంషా సాహెబ్ ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గాను విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేశారు. శనివారం సాయంత్రం వైభవంగా గంధోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మదీనకాలనీ, పాతబజార్ ప్రాంతాల నుంచి మేళతాళాలతో గంధోత్సవ ఊరేగింపు ప్రారంభమై హజ్రత్ హలీంషా, కలీంషా దర్గాకు చేరుకున్నది. అనంతరం ప్రత్యేక ప్రార్థనలతో దర్గాలో గంధోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం దర్గాలో దీపారాధనతోత్సవం, ఖవ్వాలి, సోమవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీకలు గ్యార్వీ వేడుకలు

బాలానగర్, నవంబర్ 11 : గ్యార్వీ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ మండల అధ్యక్షుడు బాలునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో దర్గాలో ముస్లింలు నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- గ్రామాల్లో జోరందుకున్న ప్రచారం



నవాబ్ పేట : కేశవరావుపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



బాలానగర్ : నేరళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

గండీడ్, నవంబర్ 11 : బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రెడ్డిపల్లిలో ఇంటింటా జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో కేసీఆర్ పరిగి నియోజకవర్గంలో కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. చెప్పుడు మాటలు విని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మోస పోవడంమే కాకుండా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెంట్యానాయక్, బోడి వెంకటయ్య, రవీందర్‌రెడ్డి, మాధవ రెడ్డి, రామయ్య, కృష్ణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ‘బీజేపీ, కాంగ్రెస్‌ల డిపాజిట్లు గల్లంతు కావాలి’

బాలానగర్, నవంబర్ 11 : ఈనెల 30 నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డికి పట్టంకట్టాలని, బీజేపీ, కాంగ్రెస్‌ల డిపాజిట్లు గల్లంతు కావాలని బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్ అన్నారు. మండలంలోని నేరళ్లపల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతుగా శనివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని పెద్దరేవల్లిలో బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు.

### నవాబ్ పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 11 : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు చేస్తున్న ప్రచారం ఊపందుకున్నది. మండలంలోని యన్మన్‌గండ్ల, కేశవరావుపల్లి గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు జయమ్మ, రజిని, ఉపసర్పంచ్ రఘువీర్, నాయకులు లక్ష్మయ్య, భాస్కర్, శ్రీనివాస్‌యాదవ్, రమేశ్, రాజు, హన్మంతు, ఆశన్న, బాలయ్య, శేఖర్, యాదయ్య, రాంచందర్‌నాయక్, హన్మంతునాయక్, మహేందర్, విష్ణు, ఆంజనేయులు పాల్గొన్నారు.

### బలహీన వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట

హన్వాడ, నవంబర్ 11 : సీఎం కేసీఆర్ బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని 35 గ్రామ పంచాయతీల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గెలుపుకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాలు చేపట్టారు. గ్రామంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, జెడ్పీటీసీ విజయనిర్మాల, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, నవంబర్ 11 : గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్, గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకుముందు ఎప్పుడైన ఇలాంటి పథకాలు ఉన్నాయా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో రూపకంగా ప్రభుత్వ సంక్షేమం అందింది కదా అంటూ ప్రజలకు సీఎం చేసిన పనులను వివరించారు. మరోసారి కేసీఆర్ వస్తే మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకువస్తారని పేర్కొన్నారు. పరిగిలో పిలిస్తే పలికే నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సేవకుడు మహేశ్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మఖ్బుల్, నాయకులు బాలరాజు, సత్యం, నర్సింహులు, తిర్మాలేశ్ పాల్గొన్నారు.



గండీడ్ : రెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



మహ్మదాబాద్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



హన్వాడలో ప్రచారం చేస్తున్న నేతలు